keratam.in
కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
www.digital.keratam.in
గురువారం, 09 నవంబర్ 2023


## బీఆర్ఎస్ గెలుపు కష్టమేనా..?

ఓ వైపు రాజీనామాలు.. మరోవైపు నిరసన సెగ..

- ఉక్కిరిబిక్కిరి అవుతున్న బీఆర్ఎస్
- కారు దిగి చెయ్యి అందుకుంటున్న ప్రజా ప్రతినిధులు..
- ఇల్లందులో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్‌ల మీద షాక్‌లు..
- అడుగడుగునా ఎమ్మెల్యేకు అసమ్మతి సెగ..
- నల్ల బ్యాడ్జీలతో నిరసన.. గో బ్యాక్ అంటూ నినాదాలు
- గెలుపు కష్టమేనని సొంత పార్టీ నాయకులే చర్చలు..



2

## కూనంనేని నామినేషన్‌కు తరలివచ్చిన జనం

4

# కాంతన్న కావాలని..!

- వరుస చేరికలతో గులాబీ గుబాళింపు..
- వీడుతున్న క్యాడర్‌తో కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్తం
- అందరి చూపు... బిఆర్ఎస్ వైపే..
- రేగా అభివృద్ధికి జైకొడుతున్న నియోజకవర్గ ప్రజానీకం..
- మా గొంతుకగా అసెంబ్లీకి పంపుతామని రేగాకు భరోసా..
- తాజాగా వివిధ పంచాయతీలకు చెందిన వారు బీఆర్ఎస్‌లో చేరిక..
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

## కరకగూడెంలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్..!?





కరకగూడెం, నవంబర్08(కెరటం ప్రతినిధి)

మా గొంతుకగా అసెంబ్లీకి పంపుతామని.. కాంతన్న కావాలని..! నియోజకవర్గ ప్రజానీకం కోరుకుంటోందా..?? అన్న ప్రశ్నలకు అవుననే సమాధానాలు వ్యక్తమవుతున్నాయి. రేగా కాంతారావు చేసిన అభివృద్ధికి నియోజకవర్గ ప్రజానీకం జైకొడుతున్నా...?? అన్న దానికి కూడా ఇదే సమాధానాలు వినిపిస్తున్నాయి. ఏ పల్లెకు వెళ్లినా... ఏ మూలకు వెళ్లినా... రేగన్న గెలుపు ఖాయమేనన్న వాయిస్ తప్ప మరొకటి వినిపించలేదు. అందుకు మద్దతుగా కరకగూడెంలో కాంగ్రెస్ ఖాళీ అయ్యిందన్న చర్చలు ముమ్మరంగా నడుస్తున్నాయి. ఇదే బాటలో మిగిలిన మండలాలు సైతం ఉన్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా కరకగూడెం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆకర్షితులై వివిధ గ్రామపంచాయతీలకు చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతేకాదు పినపాక మండలం ఈ. బయ్యారం గ్రామపంచాయతీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 50 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు గులాబీ జెండా అండగా ఉంటుందన్నారు, సామాన్యులకు మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. రాష్ట్రం ప్రజా సంక్షేమ దిశగా ప్రయాణిస్తుంది అన్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ అర్హులైన మహిళలకు స్వాభాగ్య లక్ష్మి పథకం కింద రూ.3000 అందిస్తారని తెలిపారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతు బీమా, రైతు బంధు, వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్‌తో పాటు వ్యవసాయాన్ని పండుగలా మారిందన్నారు. పంట దిగుబడులు పెరిగాయి అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజలే నా కుటుంబమని, బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని. కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పదేళ్లలో చేసి చూపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీకి బలమని గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సీఎం కేసీఆర్ వెంట ఉన్నారని, ఈ ఎన్నికలలో బిఆర్ఎస్‌దే మళ్లీ అధికారం ఎవరేం చేసిన అది ఆగేది కాదని, 100 సీట్లు పైగా విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ గెలుపు కష్టమేనా..?

**ఉక్కిరిబిక్కిరి అవుతున్న బీఆర్ఎస్**



## ఓ వైపు రాజీనామాలు..మరోవైపు నిరసన సెగ..

- కారు దిగి చెయ్యి అందుకుంటున్న ప్రజా ప్రతినిధులు..
- ఇల్లందులో బీఆర్ఎస్‌కు ఊహించని షాక్‌ల మీద షాక్‌లు..
- అడుగడుగునా ఎమ్మెల్యేకు అసమ్మతి సెగ..
- నల్ల బ్యాడ్జీలతో నిరసన.. గో బ్యాక్ అంటూ నినాదాలు..
- గెలుపు కష్టమేనని సొంత పార్టీ నాయకులే చర్చలు..

ఇల్లందు,నవంబర్8(కెరటం ప్రతినిధి)

ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలవడం కష్టమేనా.. ? అంటే అవుననే సమాధానాలు ఇల్లందు ఓటర్ల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆమె భర్త హరి సింగ్ నాయక్ వ్యవహరిస్తున్న తీరుతో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఓ వైపు రాజీనామాలు..మరోవైపు నిరసన సెగ కొనసాగుతోంది.శాసనసభ ఎన్నికల ప్రచారంలో రోజురోజుకు పెరుగుతున్న అసమ్మతి..నిరసన సెగతో నిన్న మొన్నటి దాకా అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ నాయక్ గెలుపు కష్టమేనని అన్న సొంత పార్టీ



నాయకులు.. నేడు ఏకంగా ఓటమి ఖరారు అంటూ బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు, బయ్యారం, గార్ల మండలాల్లో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌కు నిరసన సెగ అడుగడుగునా తగులుతోంది.ఏకంగా ప్రచార రథాన్ని అడ్డుకొని హరిప్రియపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. కేవలం ఎన్నికల సమయంలోనేతమ గ్రామాలకు వచ్చి ఓట్లు అడగడమే తప్ప తమకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని నిలదీస్తున్నారు. అడుగడుగునా ఎమ్మెల్యే హరిప్రియను అడ్డుకోవడంతో పార్టీ కార్యకర్తల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంటోంది.ఇదే రీతిలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటే హరిప్రియకు ఓటమి తప్పదన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఇల్లందు,బయ్యారం మండలాలకు చెందిన పిఎసిఎస్ చైర్మన్లు,సొసైటీ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు,వార్డు మెంబర్లు కోరం కనకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు.ఇదే తరహాలో బుధవారం గార్ల మండల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ప్రచార కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య ఆధ్వర్యంలో హస్తం గూటికి చేరడంతో ఈ రెండు మండలాల్లో కాంగ్రెస్ బలంగా మారింది.ఈ తరుణంలో బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు ఎవరు పార్టీని వీడతారోనన్న చర్చలు జరుగుతున్నాయి.

**నల్ల బ్యాడ్జీలతో నిరసన.. గో బ్యాక్ అంటూ నినాదాలు..**

ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండలంలో అధికార పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియకు మరో మారు నిరసన సెగ తగిలింది. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బయ్యారం మండలానికి విచ్చేసిన ఆమెకు గ్రామస్తులు నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. 'గో బ్యాక్.. గో బ్యాక్..' హరిప్రియ అంటూ నినాదాలు చేశారు.గ్రామంలో గిరిజనేతరులకు,గిరిజనులకు పోడు పట్టాలు,డబుల్ బెడ్ రూమ్ లబ్ధి కావడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేసి ప్రచార వాహనాన్ని అడ్డుకున్నారు.దీంతో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఎమ్మెల్యే హరిప్రియ వెనుదిరిగారు.

**ఎమ్మెల్యే దంపతుల నియంతృత్వ ధోరణితోనే రాజీనామాలు..**

ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ భర్త హరి సింగ్ నాయక్ నియంతృత్వ ధోరణితోనే మూకుమ్మడి రాజీనామాలు చేస్తున్నట్లు గార్ల మండలానికి చెందిన అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు స్పష్టం చేశారు.బుధవారం పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పొంగులేటి నివాసంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో హస్తం గూటికి చేరారు.ఏకపక్ష నిర్ణయాలు,ఒంటెద్దు పోకడలే వలసల రాజీనామాలు జరుగుతున్నాయని బహిరంగంగా చర్చించుకుంటున్నారు.



# అధైర్యపడకండి.. అండగా నేనున్నా..

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా

కరకగూడెం, నవంబర్08(కెరటం ప్రతినిధి)

అధైర్యపడకండి.. అండగా నేనున్నానంటూ.. బాధిత కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు భరోసా కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని పలు గ్రామాలలో రేగా కాంతారావు విస్తృతంగా పర్యటించి ఇటీవల మరణించిన మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. గొడుగు బండ గ్రామానికి చెందిన మండల జడ్పిటిసి కొమరం కాంతారావు సోదరుడు,



బూర్గంపాడు గ్రామ పంచాయతీ సెక్రటరీ సమ్మయ్య కుమారుడు సీతేష్(14) ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. చోప్పాల గ్రామానికి చెందిన గిద్దె కృష్ణ (ఆర్ఎంపీ) సతీమణి హైమావతి (35) ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలెం చిన్న నరసయ్య (75) ఇటీవల కొన్ని రోజుల ఆరోగ్యంతో మరణించడంతో వారి దశదిన కర్మలకు హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మాపురం గ్రామానికి చెందిన సోలం నాగయ్య (60) ఇటీవల కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించడంతో వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన బత్తిని వంశీ కుమార్తె మరణించడంతో వారి నివాసానికి వెళ్లి చిన్నారి పార్దేవ దేహాన్ని సందర్శించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తుమ్మలగూడెం గ్రామానికి చెందిన బుడద శాంత అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బోడ నాగేశ్వరరావు గత కొన్ని రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ ఉండడంతో విషయం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# ఆక్రోషంతో నోరు జారిన
# హరిసింగ్ నాయక్

- ఎస్టీ రిజర్వేషన్ నియోజకవర్గంలో పొంగులేటికి ఏం పని
- పొంగులేటిని పాలేరులో పాతరేస్తామంటూ ఘాటు వ్యాఖ్యలు
- లేనిపక్షంలో హరిసింగ్ వంశాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నా
- ప్రజా ప్రతినిధులు బానిసలుగా మారుతున్నారని విమర్శలు
- హరిసింగ్ నాయక్ వ్యాఖ్యలతో విస్తుపోయిన స్థానికులు

## పార్టీ మారిన నాయకులపై అసహనం..



**ఇల్లందు,నవంబర్8(కెరటం ప్రతినిధి)**

ఆక్రోషంతో ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్ నాయక్ నోరు జారారు. బుధవారం గార్ల మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరిన నేపథ్యంలో గార్ల ఎన్నికల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దొంగ ముఠాల తయారై ప్రజాక్షేత్రంలో దింపి గార్లలో సంత పెట్టి బేరాలాడి పార్టీ కండువా కప్పుతున్నారని ఆరోపించారు. ఎస్టీ రిజర్వేషన్ నియోజకవర్గంలో పొంగులేటికి ఏం పని అని ప్రశ్నించారు. దొంగల ముఠాలుగా వ్యవహరిస్తున్న పొంగులేటిని ఎట్లా పొంగుతున్నావో పాలేరులో పాతేస్తామని హెచ్చరించారు. లేనిపక్షంలో హరిసింగ్ వంశాన్ని మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్నానని శపథం చేశారు. ప్రజా ప్రతినిధులను నాయకులను మభ్యపెట్టి పార్టీలోకి చేర్చుకోవడానికి దొంగ మార్గాలు మూసుకు పోవడంతో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ చేసిన అభివృద్ధి అడ్డుకట్ట రావడంతో చేసేదేమీ లేక డబ్బు సంచులతో బేరాలాడుతున్నారన్నారు. ఇప్పటికే కోరం కనకయ్య బానిస కాగా ఎమ్మెల్యే హరిప్రియ సహకారంతో సైనికుల ఉన్న ప్రజాప్రతినిధులను సైతం పొంగులేటికి బానిసలుగా మారారని ఎద్దేవా చేశారు. ఈ తరుణంలో గార్ల గడ్డమీద ఉంటా.. సెంటర్లో పడుకుంటా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఏ సమస్య వచ్చినా నేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్ వద్ద కూర్చొని మాట్లాడే సత్తా కేవలం హరిప్రియ నాయక్‌కు మాత్రమే ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలతో కచ్చితంగా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన గార్ల నాయకులపై డిసెంబర్ 4 తర్వాత ఏం జరగబోతుందో చూస్తూ ఉండండి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాగా హరిసింగ్ నాయక్ వ్యాఖ్యలతో స్థానికులు విస్తుపోయారు. ఇంత ఆక్రోశంతో మాట్లాడిన వ్యాఖ్యల పట్ల నియోజకవర్గంలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.







## ఇల్లందులో మూడు నామినేషన్లు దాఖలు

**ఇల్లందు,నవంబర్ 7(కెరటం ప్రతినిధి)**

శాసనసభ ఎన్నికల నేథ్యంలో ఇల్లందు అసెంబ్లీ నుంచి పోటీ చేసేందుకు బుధవారం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.బయ్యారం మండలానికి చెందిన ఎంపీటీసీ బానోత్ మోహన్ జి స్వతంత్ర అభ్యర్థిగా,సింగరేణి మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి అనురాధ స్వతంత్ర అభ్యర్థిగా,కామేపల్లి మండల జడ్పిటిసి వెంకట ప్రవీణ్ కుమార్ నాయక్ కాంగ్రెస్ ఐ పార్టీ తరపున నామినేషన్ వేశారు.నామినేషన్ వేసిన అభ్యర్థులు మాట్లాడుతూ.. అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామంటూ ప్రజలని కోరారు.





## నూతన హంగులతో
## మిఠాయి పొట్లం ప్రారంభం

**చుంచుపల్లి, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పట్టణంలో గల బాబు క్యాంపు నందు నూతన హంగులతో నోరూరించే రకరకాల స్వీట్స్‌తో మిఠాయి పొట్లం స్వీట్ స్టాల్‌ను బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మిత్ర గ్రూప్ ఆఫ్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగంధర్, ప్రముఖ వ్యాపారవేత్త పల్లపోతు వాసు, రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, మహంకాళి నగేష్, బొమ్మిడి సునీల్ ముఖ్య అతిథులుగా హాజరై వీరందరూ కలిసి సంయుక్తంగా షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు అనుగుణంగా నాణ్యమైన స్వీట్స్‌తో పాటు హాట్స్‌ను అందించి అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది వ్యాపార పురోభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## సహపంక్తి భోజనాల్లో పాల్గొన్న ఎండి.రజాక్

**సత్తుపల్లి, నవంబర్08(కెరటం ప్రతినిధి)**



జేవిఆర్ సిహెచ్‌పి సత్తుపల్లిలోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవాలయం నందు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొన్నారు. జేవిఆర్ సిహెచ్‌పిలోని ఇన్సెంటివ్, డస్ట్ అలవెన్స్ గురించి డీజీఎం సోమశేఖర రావుతో చర్చించారు. ఈ విషయం నందు డీజీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ కె.వి.రావు, నగేష్, యశ్వంత్ రెడ్డి, నాగేందర్ రావు, జి రమేష్, డి రమేష్, శ్రీను, వరప్రసాద్, ఆర్ వెంకటేశ్వరరావు, జగన్నాధరావు, లక్ష్మణరావు, క్రాంతి, యుసుబ్, మురళి భారత్, పోషం శ్రీను, శేకర్, రమణ పాల్గొన్నారు.

# రాక్షస పాలన అంతం చేద్దాం

- కొత్తగూడెంలో ప్రజాపాలన తెచ్చుకుందాం
- సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెంలో అరాచకాలు, ఆత్మహత్యలతో కూడిన రాక్షస పాలనను అంతం చేద్దామని సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెంలో ప్రజాపాలన కోసం కంకి కొడవలి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం నామినేషన్ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డులో జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ.. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదని, అధికార యంత్రాంగం చట్టబద్దంగా పనిచేసే పరిస్థితి లేదని, ఇందుకు కారణం వనమా కుటుంబమే అని విమర్శించారు. ఇక్కడ వనమా కుటుంబం, అక్కడ కల్వకుంట్ల కుటుంబం ప్రజలను దోచుకుతింటున్నారని ఆరోపించారు. తెలంగాణ సాధన కోసం సిపిఐ బహుముఖ పోరాటాలు నిర్వహించిన సంగతి ప్రజలకు విధితమే అన్నారు. పాదయాత్ర చేశామని, ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష సైతం చేసినట్లు ఆయన గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసిఆర్ పాలన యువత ఉసురు తీసుకుందని, పేపర్ లీకేజీ వ్యవహారంతో యువత జీవితాలతో చెలగాటం ఆడారని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికో ఉద్యోగం సంగతి దేవుడికెరుకని, ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేని దయనీయ స్థితిలో తెలంగాణ ఉందన్నారు. కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం నిర్మిస్తే క్రుంగిపోయిందన్నారు. తెలంగాణలో నిర్భంధ పాలన కొనసాగుతోందని, ఈ అవినీతి అరాచక పాలన అంతం కోసమే కాంగ్రెస్, సిపిఐ పోటీ చేయాలని భావించాయని దీనికి టిజేఎస్ కూడా మద్దతు పలకడం గర్వకారణం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఎం సైతం తనను బలపరుస్తోందని తెలిపారు. ఒప్పందానికి కట్టుబడి కాంగ్రెస్ సిపిఐ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కూనంనేని కోరారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు.



## కూనంనేని నామినేషన్‌కు

# తరలివచ్చిన జనం

- మార్కెట్ యార్డ్ నుండి భారీ ప్రదర్శన
- ప్రదర్శన అగ్రభాగాన నారాయణ, పొంగులేటి, కూనంనేని

**కొత్తగూడెం, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నామినేషన్ పురస్కరించుకుని బుధవారం కొత్తగూడెం పట్టణానికి జిల్లా నలు మూలల నుండి ప్రజలుభారీగా తరలివచ్చారు. ఎర్రచీరలు, ఎర్ర చొక్కాలు ధరించి లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డుకు తరలివచ్చారు. గిరిజనులు, గని కార్మికులు, పట్టణంలోని పలు వర్గాలకు చెందిన కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మార్కెట్ యార్డు నుండి ప్రారంభమైన ప్రదర్శన ముర్రెడు బ్రిడ్జి, సూపర్ బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు సాగింది. డప్పుదళాల చప్పుల్లు, నృత్యాల నడుమ ప్రదర్శన కొత్తగూడెం పట్టణ ప్రజలను ఆకర్షింపజేసే విధంగా ఉంది. ప్రదర్శన అగ్రభాగాని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పశ్య పద్మ, వాసిరెడ్డి సీతారాములు, పోటు ప్రసాద్, ఎస్కె సాబీర్ పాషా, బి అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్, మహ్మద్ మౌలానా, దండి సురేష్, కాంగ్రెస్ నాయకులు దయానంద్, సిపిఎం, టిజేఎస్ పార్టీల నాయకులు జనుమాల నగేష్, మల్లెల రామనాథం, ఆళ్ల మురళీ తదితతరులు పాల్గొన్నారు.



**బిఆర్ఎస్‌ను ఓడిద్దాం.. పొంగులేటి**

కాంమ్రేడ్లతో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉందని, అందరం కలిసి బిఆర్ఎస్‌ను ఓడించి తెలంగాణకు విముక్తి కలిగించాలని కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో జరిగిన ప్రదర్శనను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబ అరాచకాలకు చరమగీతం పాడాలన్నారు. అందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేసిఆర్ చాలా తెలివైన వాడని, ఆయన మాటలకు తెలంగాణ ప్రజలు మోసపోవద్దని పొంగులేటి ప్రజలకు ఉద్దేశించారు.





# విజయోస్తు...!!

- విప్ రేగాను ఆశీర్వదించిన వేదపండితులు
- మూడోసారి భారీ మెజారిటీతో గెలవాలని దీవెనలు..

**మణుగూరు, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రేగా కాంతారావు గారు పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడోసారి భారీ మెజారిటీతో గెలవాలని కోరుతూ అదేవిధంగా సీఎం కేసీఆర్, మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వేద పండితులు మంత్రోచనాల మధ్య అక్షింతలు వేసి ఆశీర్వదించారు.





## సభ ఏర్పాట్ల పనులను పరిశీలించిన రేగా, తాతా మధు

**బూర్గంపాడు, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో ఈ నెల 13వ తేదీన బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల పనులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధు పరిశీలించారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి దాదాపు 60 వేల మందికి పైగా సభకు హాజరైనందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభకు వచ్చే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఇక్కట్లు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున జనాన్ని తరలించేందుకు నాయకులు సిద్ధమవుతున్నారన్నారు. సభకు వచ్చే ప్రజానీకానికి ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు.

## అన్ని బందులను రాబందుల్లా

# దోచుకున్నారు..

- నీతిమాలిన పొత్తులతో ప్రజల ముందుకు ఎలా వస్తారు?
- బీఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి యెర్రా కామేష్



**సుజాతనగర్, నవంబర్ 08(కెరటం ప్రతినిధి)**

ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, బీసీ బంధు లాంటి ప్రభుత్వ పథకాలను రాబందుల్లా దోచుకున్న అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్ల అడగడానికి వస్తున్నారని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కామేష్ ప్రశ్నించారు. మన కొత్తగూడెం-మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గరిమెళ్ళపాడు, లక్ష్మీదేవిపల్లి, కోమటిపల్లి, నిమ్మలగూడెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకవైపు పేదలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలలో కమిషన్లు దండుకున్న బీఆర్ఎస్ పార్టీ ఒకవైపు, బీఆర్ఎస్‌తో పొత్తుకు ఆశించి చివరి నిమిషంలో గెంటివేతకు గురైన సిపిఐ దిక్కులేక కాంగ్రెస్‌తో ఒక్క ఎమ్మెల్యే సీటు కోసం పెట్టుకుందని అన్నారు. ఇలాంటి పార్టీలకు కనీసం ఓట్లు అడిగే నైతిక హక్కు కూడా లేదని అన్నారు. కేవలం పొత్తు పేరుతో వచ్చే వాళ్లంతా స్వార్థంతో పదవుల కోసం పాకులాడేవారని అన్నారు. పదవులను అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. ఒక మాజీ ఐపీఎస్ అధికారిగా బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో పూర్తి క్రమశిక్షణతో ప్రజలకు కావాల్సిన కనీస అవసరాలనే మేనిఫెస్టోగా చేస్తూ నియోజకవర్గాలుగా ప్రజలకు కావలసిన హక్కుగా రావాల్సిన వాటిని పొందుపరుస్తూ మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు.లోపాయికారి పొత్తుతో వచ్చే సిపిఐని ప్రజలు నమ్మరని అన్నారు.దళిత బంధు బీసీ మందు పేరుతో ఎమ్మెల్యే తనయుడు చేస్తున్న అరాచకాలను విజ్ఞులైన ఓటర్లు గుర్తించి కొత్తగూడెంకు స్వచ్ఛమైన పాలన అందించే బీఎస్పీ వైపే ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుంపురి రాజు, ఆంజనేయ శర్మ, అనిల్, భానుమతి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజా ఆశీర్వాద సభను

# జయప్రదం చేయండి

**పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ కోనేరు సత్యనారాయణ**

**సారపాక, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 13న నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ కోనేరు సత్యనారాయణ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని సారపాక బిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ.. ఈ నెల 13వ తారీకు జరగబోయే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ మధ్యాహ్నం రెండు గంటలకు జరగనున్నదని, ఈ సభకు అధిక సంఖ్యలో ప్రజానీకం హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మండల ప్రెసిడెంట్ గోపిరెడ్డి రమణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, టౌన్ ప్రెసిడెంట్ కొనగంటి శ్రీను, మండల నాయకులు బాలాజీ, చిట్టి, సాయిబాబా, యూత్ ప్రెసిడెంట్ సాము లక్ష్మి చైతన్య రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వత్తి శ్రీహరి, మైనార్టీ యూత్ ఖాదర్, బిఆర్ఎస్ నాయకులు చందు, గూగుల్లో కృష్ణ, మైనార్టీ నాయకులు స్టీఫెన్ లాజరస్, కిరణ్, వినోద్ కుమార్, యాకుబుద్దీన్, నజీర్, రాజా, గణేష్, గోపిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందులో రాలుతున్న

# గులాబీ రేకులు..

- కాంగ్రెస్‌లో చేరనున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి..
- ఇదే బాటలో వెంట ఉన్న కౌన్సిలర్ బృందం కూడా..
- నేడు రాజీనామా.. ఉదయం 7.30కి చేరేందుకు రంగం సిద్ధం..?
- అధిష్టానంతో చర్చలు జరిపి స్పష్టమైన హామీ..?

**ఇల్లందు, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

ఇల్లందులో గులాబీ పార్టీ రేకులు ఒక్కొక్కటిగా రాలిపోతున్నాయి. నిన్న గార్ల మండలానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు హస్తం గూటికి చేరారు. గత కొన్ని రోజుల క్రితం ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో గులాబీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ భారీ





సంఖ్యలో చేరారు.వీరితో పాటుగా ఇల్లందు మున్సిపల్ చ్కెర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుతో పాటు ఆయన వెంట ఉన్న కౌన్సిలర్ బృందం బీఆర్ఎస్‌కు భారీ షాక్ ఇవ్వనున్నట్టుగా తెలుస్తోంది.నేడో..రేపో..కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో-చ్కెర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు విశ్వసనీయ సమా చారం. ఈ వార్త ఇల్లందులో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ అసమ్మతి నేతలు కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపినట్టు తెలుస్తోంది.వీరు స్పష్టమైన హామీని సైతం తీసుకున్నట్లు వినికిడి. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు నేడు ఉదయం బీఆర్ఎస్‌కు రాజీనామా చేయనున్నట్టు సమాచారం. తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఉదయం 7:30 గంటలకు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు వార్తలు వినవస్తున్నాయి. అయితే మున్సిపల్ కౌన్సిలర్లతో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే హరిప్రియ భర్త హరిసింగ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఇంటి వద్ద అసమ్మతి కౌన్సిలర్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్టు సమాచారం. అయితే ఈ సమావేశానికి హుటాహుటిన ఎంపి వద్దిరాజు కూడా హాజరకానున్నట్టు తెలుస్తోంది.

**ఇల్లందులో బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి..**

గత కొంతకాలంగా పట్టణంలో టిఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అసమ్మతి సెగ నేడు రాజీనామాకు దారి తీయడంతో పాటు పార్టీ మారే దిశగా చేరుకోవడం పట్టణ బిఆర్ఎస్ నేతలను విస్మయానికి గురిచేస్తుంది.ఎమ్మెల్యే హరిప్రియ,ఆమె భర్త హరిసింగ్ నాయక్ వ్యవహార శ్కెలి నచ్చక మున్సిపల్ చ్కెర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు నేరుగా అభ్యర్థి ప్రకటన సమయంలో నిరసన గళమెత్తారు. ఎమ్మెల్యే హరిప్రియకు టిక్కెట్ ఇవ్వొద్దంటూ గట్టిగా తన ఆవేదన వినిపించారు. నాటి నుండి ఎమ్మెల్యే వర్సెస్ మున్సిపల్ చైర్మన్‌గా మారిపోయింది.అయితే బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన వంతు ప్రయత్నంగా ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేశారు. అయినా కానీ ఇరువర్గాల మధ్య పచ్చగడ్డి వేస్తే బగ్గుమన్న అంత విధంగా మారిపోయి రోజుకు రకంగా మలుపు తిరుగుతూ వచ్చింది.ఇల్లందులో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల సమయంలోనూ ఎంపీ వద్దిరాజు సమక్షంలోనే మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి తనకు సమాచారం ఇవ్వడం లేదంటూ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసినట్టు తెలిసింది.ఇలా చిలికిచిలికి గాలి వానగా మారి చివరికి పార్టీ మారే వరకు వచ్చింది. ఏదేమైనా ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ని వీడుతుండడంతో ఎమ్మెల్యేతో పాటు పార్టీ నాయకులు సైతం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఇల్లందులో నియోజకవర్గ నాయకులను సమన్వయం చేయడంలోనూ వద్దిరాజు విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో

# కొండంత భరోసా

- ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్
- సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- గ్రామాలలో మంగళ హారతులతో ఘన స్వాగతం






**కరకగూడెం, నవంబర్08(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కొండంత భరోసా అని, ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్ కారణజన్ముడని, ఈ నెల 13న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని ముత్తారం, కొత్తగూడెం, గొల్లగూడెం, శ్రీరంగాపురం, కొత్తూరు, తుమ్మలగూడెం, పద్మాపురం, చోప్పాల, మొగిలితోగు, అనంతరం, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విస్తృతంగా స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గ్రామాలలో వారికి మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా గ్రామంలోని వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. తనను మూడోసారి ఆశీర్వదిస్తే పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని వేల కోట్లతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ నెల 13వ తేదీన బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో జరగనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు నాయకులు పార్టీ ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి ఇంటికి పథకాలు అందాయన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ నూతన మ్యానిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరుతుందని ఆయన అన్నారు. మండలంలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టిస్తుందన్నారు. పినపాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్ర వెనుకంజలో ఉండేదని రాష్ట్ర ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దూసుకు వెళ్తుంది అన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది అన్న ప్రస్తుతం రైతులకు ఎకరానికి 10000 ఇస్తుండగా వాటిని 16 వేలకు పెంచినట్లు తెలిపారు కళ్యాణ లక్ష్మి పథకం కింద రెండు లక్షలు గ్యాస్ సిలిండర్ 400కి ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినట్లు తెలిపారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతి పేద మహిళలకు రూ.3 వేలు దివ్యాంగులకు రూ.6 వేలు చెల్లిస్తామన్నారు. పేదలకు తెల్ల రేషన్ కార్డు ద్వారా దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా పథకం కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు రైతుబంధు 24 గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రాలు లేవన్నారు. ఒక తెలంగాణలోనే సీఎం కేసీఆర్ ఈ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులను బలోపేతం చేసి వారు ఆర్థికంగా బలోపేతం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు.



# బీఆర్ఎస్‌లోకి సీపీఐ కౌన్సిలర్లు

- కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన కొత్తగూడెం సిపిఐ కౌన్సిలర్లు
- కౌన్సిలర్లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్

కొత్తగూడెం, నవంబర్08(కెరటం ప్రతినిధి)

**కాంగ్రెస్, సీపీఐ(ఎం), టిజేఎస్ పార్టీలు బలపరిచిన సీపీఐ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని నామినేషన్ దాఖలు చేసిన నాడే కొత్తగూడెం మున్సిపాలిటి సీపీఐ కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లోకి చేరడం తీవ్ర చర్చకు దారితీసింది. బీసీ అభ్యర్థిగా జిల్లా కార్యదర్శి షాబీర్ పాషాకు టికెట్ ఇవ్వాలని మున్సిపల్ కౌన్సిలర్లు తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. అయితే పార్టీ మాత్రం కూనంనేనిని బరిలో ఉంచింది. దీంతో ఎవ్వరూ ఊహించని విధంగా సీపీఐ కౌన్సిలర్లు కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. కౌన్సిలర్లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. అయితే వీరంతా అసమ్మతితో వెళ్లారా.. లేక ప్లాన్ ప్రకారం బీఆర్ఎస్‌లో చేరారా..? అన్న చర్చలు నియోజకవర్గ వ్యాప్తంగా నడుస్తున్నాయి.**







ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ సిద్ధాంతాలు, కెసిఆర్ ఆశయాలు నచ్చి పార్టీలోకి వచ్చే వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ ఇచ్చారు. వనమా గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ తెలంగాణ రథసారధిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం యావత్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలు నచ్చి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లుగా వారు ప్రకటించారు. అదేవిధంగా కొత్తగూడెం నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు రాజకీయాలకు అతీతంగా నిరంతరం చేస్తున్న అభివృద్ధి పనులు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నచ్చే వారి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయం తీసుకున్నామని, వారి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా శ్రమిస్తామని, వారి సారధ్యంలో కొత్తగూడెంలో తమ వార్డుల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి, కౌన్సిలర్ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాసరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బోయిన విజయ్ కుమార్, 18వ వార్డు కౌన్సిలర్ పి.సత్యనారాయణ చారి, 16వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి, 30వ వార్డు కౌన్సిలర్ నేరేళ్ల సమైక్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్, ఏఐటియుసి పట్టణ కన్వీనర్ పిడుగు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.